TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 26, శనివారం, సెప్టెంబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 140 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ మంజీరా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

తెలంగాణ మంజీరా

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

98496 38320

రేవంత్ రెడ్డికి 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డు

- కేరళకు చెందిన ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ పురస్కారం
- ప్రజా సంక్షేమ పాలనకు లభించిన జాతీయ గుర్తింపు
- కేరళలోని నిలంబూర్‌లో నేడు అవార్డు ప్రదానోత్సవం
- కార్యక్రమానికి హాజరయ్యేందుకు కేరళ వెళ్లిన సీఎం

తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. కేరళకు చెందిన ప్రతి ష్ఠాత్మక ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ అంద జేస్తున్న 'ఆర్యదాన్ ముహమ్మద్ -- 2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవా ర్డుకు ఆయన ఎంపికయ్యారు. తెలంగాణలో ప్రజా స్వామ్య విలువల పట్ల నిబద్ధతతో పాటు రైతులు, వెనుక బడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఆయన అమలు చేస్తున్న వినూత్న పథకాలు, దూరదృష్టి గల నాయ కత్వాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ ప్రకటించారు. ఈ అవార్డు ప్రదా నోత్సవం కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరగనుంది. దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ 4వ వర్ధంతి సంద ర్భంగా ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. అవార్డును స్వీకరిం చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేరళ చేరు కున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్ స్మారకోపన్యాసం చేయ నున్నారు. రూ. లక్ష నగదు బహుమతి, ప్రశం సాపత్రం, జ్ఞాపికను రేవంత్ రెడ్డికి అందజేయనున్నారు. ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ మంత్రి ఏ.పి. అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్‌పెట్ట నారాయణన్‌లతో కూడిన జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ అవార్డుకు ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కేరళ రాజ కీయాల్లో ఆర్యదాన్ ముహమ్మద్ సీనియర్ నేతగా, 8 సార్లు ఎమ్మెల్యేగా, నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. కార్మికులు, ప్రజా సంక్షేమం, లౌకికవాద విలువలకు ఆయన ప్రతీకగా నిలిచారు.

మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని

మంత్రి ఉత్తమ్‌కు హరీష్‌రావు లేఖ

తెలంగాణ మంజీరా న్యూస్ :

ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొనసాగుతున్నందున మోటార్లు నడిపి రిజర్వాయర్లను నింపాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం లేఖను రాశారు. ప్రపంచ పటాలు పరిశీలించండి ఇప్పటికైనా కళ్లు తెరచి , చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదని పేర్కొన్నారు. ఎల్‌నినోను సాకుగా చూపకుండా, అందివచ్చిన గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్–ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేశారు. ?గోదావరి జలాల ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే .

ఆసియా క్రీడల విజేతలకు సీఎం విజయ్ భారీ నజరానా

4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలే రేసులో భారత్‌కు రజత పతకం

జట్టులో తమిళనాడు అథ్లెట్లు విద్య రామరాజ్, విశాల్

చెరో రూ. 50 లక్షల నజరానా ప్రకటించిన సీఎం

బడా గణేశ్ శోభాయాత్ర: పోలీసులతో కలిసి స్టెప్పులేసిన దానం నాగేందర్

తెలంగాణ మంజీరా న్యూస్ :

ఖైరతాబాద్ గణేశ్ శోభాయాత్రలో డ్యాన్స్ చేసిన దానం నాగేందర్మహిళా కానిస్టేబుళ్లతో కలిసి స్టెప్పులేసిన వైనం 'ప్యారడైజ్' సినిమా పాటకు డ్యాన్స్ చేసి ఉత్సాహం పంచారుసోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోబడా గణేశ్ నిమజ్జన వేడుకల్లో చోటుచేసుకున్న ఘటనహైదరాబాద్‌లోని ప్రఖ్యాత ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన శోభాయాత్ర వైభవంగా సాగుతోంది. ఈ వేడుకల్లో భాగంగా దానం నాగేందర్ ఉత్సాహంగా నృత్యం చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శుక్రవారం వైభవంగా సాగుతున్న శోభాయాత్రలో ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. బందోబస్తు విధుల్లో ఉన్న కొందరు మహిళా కానిస్టేబుళ్లతో కలిసి దానం నాగేందర్ నృత్యం చేశారు. ఇటీవల విడుదలైన 'ప్యారడైజ్' చిత్రంలోని ఒక పాటకు ఆయన ఉత్సాహంగా స్టెప్పులు వేసి వేడుకల్లో జోష్ నింపారు. పండుగ వాతావరణంలో ఆయన చేసిన ఈ నృత్యం అక్కడ ఉన్న భక్తులను, చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి...

ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

వాటర్ ప్లాంట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

తెలంగాణ మంజీరా న్యూస్ :

అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శగతంలో పలుమార్లు ఓటు వేసిన వారినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణసీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని. మిగతా 2 లో

ఆ మీడియా ప్రతినిధులపై బ్యాన్ ఎత్తివేయండి..

ట్రంప్ సర్కారుకు ఫెడరల్ కోర్టు ఆదేశం న్యూయార్క్



ఆ మీడియా ప్రతినిధులపై బ్యాన్ ఎత్తివేయండి..
ట్రంప్ సర్కారుకు ఫెడరల్ కోర్టు ఆదేశం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంజీరా న్యూస్ :

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(ంతీబఎజూ)కు మరో జలక్ తగిలింది. సీఎన్ఎన్, ఎంఎస్ నౌ, పొలిటికో మీడియా సంస్థలపై ట్రంప్ బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. శ్వేతసౌధంలో రిపోర్టింగ్ కోసం ఆంక్షలు విధిస్తూ ఆ మీడియా సంస్థ ప్రతినిధులను బ్యాన్ చేశారు. అయితే ఫెడరల్ జడ్జి తిమోతీ కెల్లీ ఆ కేసులో ఆదేశాలు ఇస్తూ.. మూడు మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులకు మళ్లీ వైట్‌హౌజ్ ఎంట్రీ కల్పించాలన్నారు. తాత్కాలిక నిషేధాన్ని ఎత్తివేయాలని, వారికి వైట్‌హౌజ్ ఎంట్రీ అవకాశం కల్పించాలని తిమోతీ తన ఆదేశంలో పేర్కొన్నారు.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి ఆ మూడు సంస్థలకు చెందిన రిపోర్టర్ల గుర్తింపును రద్దు చేసినట్లు ట్రంప్ లాయర్లు తెలిపారు. జాతీయ భద్రతకు ముప్పు నెలకొన్న నేపథ్యంలో వారిని బ్యాన్ చేస్తున్నట్లు ట్రంప్ సర్కారు పేర్కొన్న విషయం తెలిసిందే. సీఎన్ఎన్, పొలిటికో, ఎంఎస్ నౌ సంస్థలు ఫేక్ న్యూస్ ఏజెన్సీలు అని ట్రంప్ గతంలోనూ ఆరోపించారు. నెగటివ్ కవరేజీ దేశానికి ప్రమాదం అని కూడా ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. ట్రంప్ విధానాలను తప్పుపట్టడం వల్లే తమను బ్యాన్ చేసినట్లు ఆ మీడియా సంస్థలు పేర్కొన్నాయి.

వాటర్ ప్లాంట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి

బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసినట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేకపోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ దేశంలో పుట్టిన పౌరులకు, గతంలో పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు.నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జనం అతిపెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్‌కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగ్గణపతి... ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

తెలంగాణ మంజీరా న్యూస్ : మొదటిపేజీ తరువాయి

తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకుంది.ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన క్రేన్ నంబర్ 4 వద్దకు విగ్రహాన్ని చేర్చిన అనంతరం, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2.15 గంటలకు భారీ క్రేన్ల సహాయంతో విగ్రహాన్ని సాగరంలో నిమజ్జనం చేశారు. తమ ఆరాధ్య దైవమైన గణనాథుడికి భక్తులు అశ్రు నయనాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. అంటూ భక్తులు చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలన్నీ మార్మోగాయి. ఈ శోభాయాత్ర సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకుంది.ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన క్రేన్ నంబర్ 4 వద్దకు విగ్రహాన్ని చేర్చిన అనంతరం, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2.15 గంటలకు భారీ క్రేన్ల సహాయంతో విగ్రహాన్ని సాగరంలో నిమజ్జనం చేశారు. తమ ఆరాధ్య దైవమైన గణనాథుడికి భక్తులు అశ్రునయనాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది., తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకుంది.ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన క్రేన్ నంబర్ 4 వద్దకు విగ్రహాన్ని చేర్చిన అనంతరం, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2.15 గంటలకు భారీ క్రేన్ల సహాయంతో విగ్రహాన్ని సాగరంలో నిమజ్జనం చేశారు. తమ ఆరాధ్య దైవమైన గణనాథుడికి భక్తులు అశ్రు నయనాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది., తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకుంది.ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన క్రేన్ నంబర్ 4 వద్దకు విగ్రహాన్ని చేర్చిన అనంతరం, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2.15 గంటలకు భారీ క్రేన్ల సహాయంతో విగ్రహాన్ని సాగరంలో నిమజ్జనం చేశారు. తమ ఆరాధ్య దైవమైన గణనాథుడికి భక్తులు అశ్రునయనాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది.

నక్షత్ర విల్లాస్ లో లక్ష రూపాయలు పలికిన వినాయకుడి లడ్డు.

దక్కించుకున్న దిద్యాల శారద యాదగిరి.

తెలంగాణ మంజీరా న్యూస్ :

హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్ డివిజన్ నక్షత్ర విల్లాస్ లో గురువారం గణపతి చేతుల్లోని లడ్డును వేలం వేశారు. నక్షత్ర విల్లాస్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా విగ్నేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం లడ్డును వేలం వేశారు . లడ్డును స్థానిక నివాసి మాజీ ఎంపీటీసీ దిద్యాల శారద యాదగిరి వేలంపాటలో సొంతం చేసుకున్నారు .. గణనాథుని ఆశీస్సులతో లడ్డు తనకు దకడం ఎంతో ఆనందంగా ఉన్నదని శారద యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు, మాధవరావు, వేణుగోపాల్ , సురేష్, వినీత , బ్రహ్మయ్య , ఆనంద్, రమణ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు .

ఆసియా క్రీడల విజేతలకు సీఎం విజయ్ భారీ నజరానా

మొదటిపేజీ తరువాయి:

తెలంగాణ మంజీరా న్యూస్ :

ఆసియా క్రీడల్లో పతకాలు సాధించి దేశానికి, తమిళనాడు రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన అథ్లెట్లకు ముఖ్యమంత్రి విజయ్ భారీ నగదు ప్రోత్సాహకాలను ప్రకటించారు. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలే రేసులో భారత్‌కు రజత పతకం అందించిన జట్టులోని తమిళనాడు అథ్లెట్లు విద్య రామరాజ్, విశాల్‌లకు చెరో రూ. 50 లక్షల నజరానా ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్ వేదికగా వెల్లడించింది. వీరికి తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఽణాూ)కి చెందిన 'ఎలైట్ స్పోర్ట్స్‌పర్సన్ స్కీమ్' కింద ఈ ఆర్థిక సాయం అందనుంది. ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టులోని తమిళనాడు యువ క్రీడాకారిణి జి. కమలినికి విజయ్ రూ. 75 లక్షల నజరానా ప్రకటించిన విషయం తెలిసిందే."4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో రజత పతకం సాధించిన భారత అథ్లెట్లకు శుభాకాంక్షలు. నలుగురు సభ్యులున్న భారత జట్టులో ఇద్దరు తమిళనాడుకు చెందిన క్రీడాకారులు ఉండటం మన రాష్ట్ర క్రీడా రంగానికి గర్వకారణం. విద్య రామరాజ్, విశాల్ సాధించిన ఈ విజయం క్రీడల్లో రాణించాలనుకునే యువతకు గొప్ప స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్‌లో వీరిద్దరూ మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి తమిళనాడుతో పాటు భారత్‌కు మంచి పేరు తీసుకురావాలి" అని సీఎం విజయ్ ప్రశంసించారు.4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలే విభాగంలో విద్య రామరాజ్, విశాల్, మను, పూవమ్మలతో కూడిన భారత బృందం 3:14.46 సెకన్లలో రేసును పూర్తి చేసి రజతాన్ని కైవసం చేసుకుంది. బహ్రెయిన్ జట్టు 3:12.87 సెకన్ల టైమింగ్‌తో గేమ్స్ రికార్డు నమోదు చేస్తూ స్వర్ణాన్ని గెలుచుకుంది. ఆసియా క్రీడల మిక్స్‌డ్ రిలే విభాగంలో భారత్‌కు ఇది వరుసగా మూడో పతకం కావడం విశేషం. 2018లో స్వర్ణం, 2022లో రజతం గెలిచిన భారత జట్టు, మరోసారి రజత పతకంతో మెరిసింది.ఆసియా క్రీడల్లో పతకాలు సాధించి దేశానికి, తమిళనాడు రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన అథ్లెట్లకు ముఖ్యమంత్రి విజయ్ భారీ నగదు ప్రోత్సాహకాలను ప్రకటించారు. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలే రేసులో భారత్‌కు రజత పతకం అందించిన జట్టులోని తమిళనాడు అథ్లెట్లు విద్య రామరాజ్, విశాల్‌లకు చెరో రూ. 50 లక్షల నజరానా ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్ వేదికగా వెల్లడించింది. వీరికి తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఽణాూ)కి చెందిన 'ఎలైట్ స్పోర్ట్స్‌పర్సన్ స్కీమ్' కింద ఈ ఆర్థిక సాయం అందనుంది. ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టులోని తమిళనాడు యువ క్రీడాకారిణి జి. కమలినికి విజయ్ రూ. 75 లక్షల నజరానా ప్రకటించిన విషయం తెలిసిందే."4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో రజత పతకం సాధించిన భారత అథ్లెట్లకు శుభాకాంక్షలు. నలుగురు గొప్ప స్ఫూర్తినిస్తుంది.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

తెలంగాణ మంజీరా న్యూస్ :

పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ శనిగరం సెక్టార్ సూపర్‌వైజర్ సాయి భవాని అన్నారు. శుక్రవారం వింజపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సాయి భవాని మాట్లాడుతూ రాగి, సజ్జలు, జొన్నలు, గోధుమలు, సోయాబీన్, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. తృణధాన్యాలతో రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు. గర్భిణీలకు 'వెయ్యి గోల్డెన్ డేస్'పై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో గర్భిణీ మహిళకు గ్రామ సర్పంచ్ అన్నాడి శ్రీజ జీవన్ రెడ్డి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు పూలు, పండ్లు, చీర, గాజులు అందించి సాంప్రదాయబద్ధంగా సీమంతం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

మూడు లక్షల రూపాయలు పలికిన శారదానగర్ సౌత్ పార్కులో

వినాయకుడి లడ్డు. వేలంపాటలో దక్కించుకున్న కొత్త ఇంటి శ్రీకాంత్.

తెలంగాణ మంజీరా న్యూస్ :

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉట్ పల్లి శారద నగర్ లోని సౌత్ పార్క్ లో ఏర్పాటు చేసిన వినాయకుడి చేతిలోని లడ్డు వేలం పాటలొ మూడు లక్షల రెండు రూపాయలకు కొత్త ఇంటి శ్రీకాంత్ సొంతం చేసుకున్నారు. వినాయక నవరాత్రి వేడుకలలో భాగంగా శారద నగర్ సౌత్ పార్కులో వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. గురువారం రాత్రి వినాయకుడి లడ్డూను వేలం వేశారు. వేలం పాటలో మూడు లక్షల రెండు రూపాయలకు కొత్త ఇంటి శ్రీకాంత్ లడ్డును దక్కించుకోవడంతో నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. వినాయకుడి ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్, కావలి సతీష్, బండారి మల్లేష్, కంచుగంట్ల వెంకటేష్, మున్నూరు ప్రభాకర్, మున్నూరు ఆంజనేయులు, నరసింహ, కట్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన భక్తులకు ప్రసాద వితరణ ..
మానవసేవే మాధవసేవ టీం సేవాభావం

తెలంగాణ మంజీరా న్యూస్ :

వినాయక నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులకు మల్కాజిగిరిలోని "మానవసేవే మాధవసేవ" టీం సేవా కార్యక్రమం చేపట్టింది. సఫిల్‌గూడ మినీ ట్యాంక్ వద్ద భక్తుల కోసం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా గణనాథుడు, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు పులిహోర, దద్దోజనం, తాగునీరు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టీం గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఆహారం, నీరు అందించాలనే సంకల్పంతో గత ఐదేళ్లుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమానికి సహకరించిన గ్రూప్ సభ్యులు, దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస క్యాటరర్స్ శ్రీనివాసరావు, లక్ష్మణ్ యాదవ్, ఎక్సైడ్ బ్యాటరీస్ వెంకటేష్, మోహన్ రాజు, డాక్టర్ సుధాకర్, జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీనివాస్ చారి, మహమ్మద్ రషీద్ తదితరుల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, వెంకటేష్, రాహుల్ తదితరులు పాల్గొని భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

వెళ్లి రావయ్యా వినాయక

తెలంగాణ మంజీరా న్యూస్ :

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. మానేరు నది తీరాన మున్సిపల్ అధికారులు పోలీసులు వినాయక నిమజ్జనం కు ఏర్పాట్లు చేశారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భార్యాభర్తలు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ రహదారుల రాకపోకలపై ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు అన్నదానాలతో తీర్థప్రసాదాలతో వినాయక మండపాల వద్ద ఏర్పాట్లు చేసినారు. వినాయక నిమజ్జనం రోజున భక్తులు తమ కోరికలు నెరవేర్చాలని మొక్కలు చెల్లించుకున్నారు. వినాయక నిమజ్జనం కు మహిళలు యువకులు నృత్యాలు చేస్తూ వినాయక నిమజ్జనం చేశారు

21 కిలోల లడ్డూ కు రికార్డు స్థాయి లో వేలం

పొరండ్ల యాకంబ్రం--రమేష్ బ్రదర్స్ కు లడ్డూ దక్కింపు

తెలంగాణ మంజీరా న్యూస్ :

మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శివ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 21 కిలోల భారీ లడ్డూ వేలం పాట రికార్డు స్థాయిలో జరిగింది. ఈ వేలం పాటలో పొరండ్ల యాకంబ్రం, రమేష్ బ్రదర్స్ లడ్డూను దక్కించుకున్నారు. వినాయక నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని శివ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో వివిధ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటకు గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలం పాట రికార్డు స్థాయిలో జరగడంతో నిర్వాహకులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శివ గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు జి అజయ్, ఎండి మైనూ, ఎన్ సాగర్, బి మహేష్, పి అజయ్, ఎ క్రాంతి, ఎండి సమీర్, బి. రాకేష్, బి. రాజు, బి వెంకటేష్, జి పరమేష్, జి అశోక్, పి జెశ్వంత్, సీహెచ్ సంజయ్, ఎన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిఆర్ఎస్ ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి బర్త్‌డే సంబరాలు
జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

సంగారెడ్డి తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కల్పగూర్ దయాకర్ రెడ్డి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం దయాకర్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు కార్యక్రమంలో కార్యకర్తల మధ్యలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో హాజరై దయాకర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపిన దయాకర్ రెడ్డి, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ పనులు, ప్రజా సమస్యలపై కూడా చర్చించారు. కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందాలి
అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి
తల్లులు, గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు బంగారు భవితకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. 9వ పోషణ మాసం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన అంగన్వాడీ--మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పౌష్టికాహారం, వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోషణపై అవగాహన కార్యక్రమాలు ఒక నెలకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రాల కు క్రమం తప్పకుండా తీసుకు వెళ్లాలని తల్లులకు సూచించారు . అంగన్వాడీసేవలను సద్వి నియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు తల్లిదండ్రులు ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువును నమోదు చేయించి, వారి ఎదుగుదలకు అనుగుణంగా అవసరమైన పోషకాహారం అందేలా చూడాలన్నారు. పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, అక్కడ పౌష్టికాహారంతో పాటు ఆటలు, పాటలు, బొమ్మల ద్వారా ప్రాథమిక విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు బేబీ వెయింగ్ మిషన్లను పంపిణీ చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా పోషణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లల్లో ఎదుగుదల లోపాలు, వినికిడి లేదా మాట సమస్యలు, నడకలో ఇబ్బందులు, పుట్టుకతో వచ్చే లోపాలు, మెదడు సంబంధిత సమస్యలు, రక్తహీనత లేదా పోషకాహార లోపాలను గుర్తించిన వెంటనే అంగన్వాడీ సిబ్బందికి సమాచారం అందించి, అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏరియా ఆసుపత్రుల్లో అవసరమైన ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పోషణ మాసం లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్‌డీఓ జ్యోతి, జిల్లా వైద్యాధికారిణి లలితాదేవి, ఐసీడీఎస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రబీ కార్యాచరణ ప్రణాళిపై జిల్లా స్థాయి సమావేశం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ప్రస్తుత వాతావరణం, సాగునీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ వ్యవసాయ శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు రబీ కార్యాచరణ ప్రణాళిక 2026--27 రూపకల్పన కోసం జిల్లా స్థాయి సమన్వయ సమావేశం శుక్రవారం ఐడివోసి లోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాబోయే రబీ సీజన్‌లో జిల్లాలోని వివిధ మండలాల్లో రైతులు సాగు చేయనున్న పంటలు, వాటికి అవసరమైన విత్తనాలు, ఎరువుల లభ్యత, సాగునీటి వనరులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. మండలాల వారీగా పంటల సాగు విస్తీర్ణాన్ని అంచనా వేసి, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగిందని వ్యవసాయ శాఖ జెడి శివప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వసంత కుమారి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి జగన్నాథం, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

పట్టణమంతా గణపతి బప్పా మోరియా
వినాయక నిమజ్జనం కార్యక్రమంలో సంబరాలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ బ్రాహ్మణవాడ శ్రీ దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో రాకేష్ గౌడ్ పర్యవేక్షణలో వినాయకుని 12 రోజులు పూజలు నిర్వహించి గణనాథునికి ఘనంగా వినాయక నిమజ్జనం బ్రాహ్మణవాడ లో డప్పు చప్పుళ్ళు, గుర్రాలతో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ భజన చేస్తూ ఆట ఆడుతూ పాడుతూ బయలుదేరి ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్ కొండాపూర్ జగన్ పాల్గొన్నారు. కాలనీవాసులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రాజన్న టీ కొట్టును ప్రారంభం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని ముత్తంగి జీహెచ్ఎంసీ పరిధిలో వాసు ఏర్పాటు చేసిన "రాజన్న టీ కొట్టు" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజన్న టీ కొట్టు మంచి అభివృద్ధి సాధించి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. స్థానికంగా చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా అనేక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ విజయ్ , రాము ,ఎండీర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు, రామకృష్ణ, సురేష్, వివిధ సంఘాల

వినాయక నిమజ్జనం కార్యక్రమంలో సంబరాలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ నేతాజీ నగర్ హనుమాన్ సురేష్ కుమార్ పర్యవేక్షణలో యూత్ పర్యవేక్షణలో వినాయకుని 12 రోజులు పూజలు నిర్వహించి గణనాథునికి ఘనంగా వినాయక నిమజ్జనం నేతాజీ నగర్ లో డప్పు చప్పుళ్ళు, విద్యుత్ కాంతులతో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ భజన చేస్తూ ఆట ఆడుతూ పాడుతూ బయలుదేరి ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు. లడ్డు వేలంపాటలో రూ.1లక్ష 80 వేలకు రమేష్ ఠాగూర్ దక్కింది రెండవ లడ్డు రూ. 60వేలకు దక్కించుకున్నారు. కాలనీవాసులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రాచన్న స్వామి ఆలయ నూతన కమిటీ
14 మంది సభ్యులతో రినివేషన్ కమిటీ ఏర్పాటు
దేవాదాయ శాఖ పర్యవేక్షణలో అభివృద్ధి పనులు

కోహీర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని బడంపేట్ గ్రామంలోని శ్రీ రాచన్న స్వామి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆలయ అభివృద్ధి పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు 14 మందితో ప్రత్యేక రినివేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. మూడేళ్ల కాల పరిమితితో ఏర్పాటైన ఈ కమిటీ దేవదాయ శాఖ పర్యవేక్షణలో ఆలయానికి అవసరమైన పునరుద్ధరణ, అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు సమాచారం. 14 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు దేవదాయ శాఖ యాక్ట్ 1987లోని సెక్షన్ 146 ప్రకారం కమిటీని ఏర్పాటు చేశారు. మడపతి జగదీశ్వర స్వామి, రాచమల్ల సరస్వతి, బొలిన్ని శ్రీపాల్, గడ్డ గోపాల్, ప్రతాప్‌రెడ్డి, బొగ్గుల నర్సింలు, బ్యాగరి రాచన్న, డెగుబారి సతీష్, బోయిని రాజు, జాడే అక్షయ్, చీర్ల రాజు, రేణం మురళీధర్, బిల్లపాటి బాపూజీ, గొల్ల రాజ్‌కుమార్‌లను కమిటీ సభ్యులుగా నియమించారు.ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు ఆలయానికి అవసరమైన మౌలిక వసతులు, పునరుద్ధరణ పనులకు దేవదాయ శాఖ డైరెక్టర్ సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించి ప్రభుత్వం కమిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎంపి. సురేష్‌కుమార్ షెట్కార్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ చంద్రశేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అస్మా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి. సువర్ణ మల్లన్న పాటిల్, మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్, పట్టణ అధ్యక్షుడు ముజాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం మీద దృష్టి పెట్టాలి.

అధికంగా ఫీజులు వసులు వసులు చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పైన చర్యలు తీసుకోవాలి.-ప్రభుత్వ హాస్పిటల్స్ లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.-గుంజపడుగు హరిప్రసాద్జిల్లా అధ్యక్షుడుతెలంగాణ రక్షణ సేన.

తెలంగాణ మంజీరా న్యూస్

కరీంనగర్ జిల్లాలో పెరుగుతున్న జ్వరాల నియంత్రణతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగుల దగ్గర అధిక డబ్బులు వసూళ్లు చేస్తూ అనవసర పరీక్షలు చేస్తూ ఇష్టం వచ్చినట్లు చేసే దోపిడీని అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో ఈరోజు జిల్లా వైద్య అరోగ్య అధికారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రజలు తీవ్రంగా జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రొజుకు పెరుగుతున్నది. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, రక్త కణాలు తగ్గడం తోపాటు గొంతు నొప్పి, వైరల్ ఫీవర్ తదితర అరోగ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నప్పటికీ, రోగుల రద్దీ నేపథ్యంలో వైద్య పరీక్షలు, మందులు, అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరుతుంది.జ్వరాలు, డెంగ్యూ, రక్త కణాలు తక్కువ కావడంతో కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రులకు పోవడం ద్వారా రోగుల భయాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ అవసరం లేకున్నా వివిధ వైద్య పరీక్షల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం, ఆసుపత్రి బిల్లుల్లో పారదర్శకత లేకపోవడం అనే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెంగ్యూ, వైరల్ ఫీవర్ తదితర చికిత్సలకు సంబంధించిన పరీక్షలు, మందులు, బెడ్ ఛార్జీలు, వైద్య సేవలు, ఇతర చార్జీలపై ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చెయ్యాలని. నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మనవి.జిల్లాలో పెరుగుతున్న జ్వరాలపై ప్రత్యేక వైద్య పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి. డెంగ్యూ, మలేరియా వ్యాధుల నిర్ధారణకు రక్త పరీక్షలను అత్యవసర వైద్య సామగ్రి కొరత లేకుండా చూడాలి. జ్వరాలు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల రద్దీకి అనుగుణంగా వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్యం పేరుతో ఎవరూ అనవసర ఆర్థిక భారానికి గురికాకుండా ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి, జ్వరాల నియంత్రణతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల ఫిజుల దోపిడీ విధానాలపై తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ అంకం శివరాణి, నగర పార్టీ అధ్యక్షులు రంగరవేణి లక్ష్మణ్, జిల్లా సీనియర్ నాయకులు శ్రీరాములు రమేష్, బసవేణి రాజేందర్, చంటి శ్రీనివాస్, గర్షకుర్తి విద్యాసాగర్, కొత్వల అంజనేయులు, బండారి అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన భక్తులకు ప్రసాద వితరణ ..
మానవసేవే మాధవసేవ టీం సేవాభావం

తెలంగాణ మంజీరా న్యూస్ :

వినాయక నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులకు మల్కాజిగిరిలోని “మానవసేవే మాధవసేవ” టీం సేవా కార్యక్రమం చేపట్టింది. సఫిల్‌గూడ మినీ ట్యాంక్ వద్ద భక్తుల కోసం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా గణనాథుడు, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు పులిహోర, దద్దోజనం, తాగునీరు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టీం గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఆహారం, నీరు అందించాలనే సంకల్పంతో గత ఐదేళ్లుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమానికి సహకరించిన గ్రూప్ సభ్యులు, దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస క్యాటరర్స్ శ్రీనివాసరావు, లక్ష్మణ్ యాదవ్, ఎక్సైడ్ బ్యాటరీస్ వెంకటేష్, మోహన్ రాజు, డాక్టర్ సుధాకర్, జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీనివాస్ చారి, మహమ్మద్ రషీద్ తదితరుల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, వెంకటేష్, రాహుల్ తదితరులు పాల్గొని భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు
రథోత్సవాన్ని ప్రారంభించిన కాట దంపతులు

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ గణేష్ దేవస్థానం గణేష్ గడ్డలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా ఆలయానికి విచ్చేసి, భక్తుల కోలాహలం నడుమ రథోత్సవాన్ని ప్రారంభించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కాట దంపతులను ఘనంగా సన్మానించారు.

సంగారెడ్డిలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం
ఆటపాటలతో అలరించిన జగ్గారెడ్డి

గణనాథుని శోభయాత్రలో ప్రజలు సంబరాలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. టిజిఐసిడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్గారెడ్డి కుటుంబ సమేతంగా పట్టణంలోని పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు. పాత బస్టాండ్ దగ్గర చైతన్య యోజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద 11 రోజులుగా పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాంమందిర్ గణేష్ మండపం వద్ద జగ్గారెడ్డి తన స్టెప్పులతో డ్యాన్స్ చేస్తూ ఆటపాటలతో అందరిలో ఉత్సాహం నింపారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తూ బందోబస్తు ఏర్పాటు చేశారు. గణనాథులను జాగ్రత్తగా నిమజ్జనం చేసి వెళ్లాలని జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పోలీసులు పాల్గొని నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గంగమ్మ ఒడికి గణపయ్య వెళ్లి రావయ్య
బై బై గణేష్... గణపతి బప్పా మోరియా..!

చిన్నారుల ఆట పాట... భక్తుల కోలాటం అడుగడుగు నాగణనాథునికి భక్తుల మొక్కులు, సంబరాలు

గణనీయంగా సాగిన గణపయ్య శోభయాత్ర ఘనంగా సంగారెడ్డి పట్టణంలో వినాయకుని నిమజ్జనం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పూజలందుకున్న గణనాథునికి శుక్రవారం పట్టణ ప్రజలు, భక్తులు, చిన్నారులు కలిసి వినాయకుని నిమజ్జన కార్యక్రమం జిల్లా కేంద్రంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయకుని శోభయాత్రలో చిన్నారుల ఆట పాటలతో, భక్తులు కోలాటం, భజనలు చేస్తూ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో అడుగడుగునా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వినాయక నిమజ్జనం విద్యుత్ క్రాంతిల మధ్య గంగారతి భజన సంకీర్తన మధ్య ఆటపాటలతో గ్రామస్తులు, చిన్నారులు బై బై గణేష్ అంటూ, గణపతి బప్పా మోరియా అంటూ గణపయ్యను దర్శించుకున్నారు. జిల్లా కేంద్రం సంగారెడ్డి పట్టణంలో విద్యుత్ కాంతుల మధ్యగంగారతి, భజన సంకీర్తనలు, ఆటపాటలు, భారీ సంఖ్యలో పాల్గొని భక్తి భరిత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సంస్కృతిని మరింత బలోపేతం చేశాయి. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గంగారతి కార్యక్రమాలు. సామాజిక సేవ, అన్నదానం, పేద విద్యార్థులకు సహాయం గ్రామ శుభ్రత, వృక్షారోపణం వయోవృద్ధులు, అనాథలకు సహాయం యువతకు సంబంధించిన కార్యక్రమాలు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యువకులను సంఘటితం చేయడం, సామాజిక అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహబూబ్ సాగర్ చెరువు వద్ద వినాయకులను నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు, భక్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణమంతా గణపతి బప్పా మోరియా
వినాయక నిమజ్జనం కార్యక్రమంలో సంబరాలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ కల్వకుంట చత్రపతి యువజన సంఘం యూత్ పర్యవేక్షణలో వినాయకుని 12 రోజులు పూజలు నిర్వహించి గణనాథునికి ఘనంగా వినాయక నిమజ్జనం కల్వకుంట లో డప్పు చప్పుళ్ళు, విద్యుత్ కాంతులతో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ భజన చేస్తూ ఆట ఆడుతూ పాడుతూ బయలుదేరి ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు. లడ్డు వేలం పాటలో కురుమయ్య గారి శ్రీనివాస్ 4 లక్షల 50 ఒక్క వెయ్యి పలికిన లడ్డు కాలనీవాసులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.